# వరప్రదాయిని..

- నాగర్‌కర్నూల్ జిల్లాలో పంటసిరులు
- జీళ్లను మాగాణుల్లా మార్చిన ప్రాజెక్టు
- ఎండాకాలంలోనూ నిండుగా చెరువులు
- 4 లక్షల ఎకరాల్లో కృష్ణమ్మ పరుగులు
- ఏడాదికి రెండు పంటల సాగు
- పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే మరో కోనసీమగా జిల్లా..

ఎంజీకేఎల్ఐ గుడిపల్లి రిజర్వాయర్, కాల్వలు

| రిజర్వాయర్ల సామర్థ్యం | |
|---|---|
| రిజర్వాయర్ పేరు | నీటి సామర్థ్యం(టీఎంసీ) |
| 1.ఎల్లూరు | 0.35 |
| 2. సింగోటం | 0.55 |
| 3. జొన్నల బొడుగ | 2.14 |
| 4. గుడిపలి | 0.96 |

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ) : కంద నూలు.. గతంలో కరువు కాటకాలకు కేరాఫ్ అడ్రస్.. గ్రా మాల్లో ఒక్క పూట తిండికి నోచుకోని పేదలు వేలల్లో.. ఉద్యోగాల కోసం పొరుగు సర్కారు తుమ్మ చెట్లు, చుక్కనీరు లేక బైడోనం లా తలపిండే చెరువులు.. ఎండాకాలం వస్తే తాగునీటి కోసం రాత్రింబవళ్లు కుళాయిలు, ట్యాంకర్ల వద్ద పడిగాపులు.. బిందెలతో రోడ్లు, ఆఫీసుల వద్ద ధర్నాలు.. ఇక సేద్యం బహుదూర రం.. పదెకరాలున్న రైతులూ పట్టులో వలస కూలీలే.. భూ ములన్నీ బీళ్లుగా పందులకు ఆవాసాలు.. దీంతో హైదరాబాద్, ముంబై, బడిశా తదితర రాష్ట్రాల్లో పొట్టకూటి కోసం వృద్ధులైన కన్న తల్లిదండ్రులు, పాలు తాగే పిల్లలను ఇండ్ల వద్దే వదిలి కన్నీళ్లతో దేశంలో భవన నిర్మాణరంగంలో పని చేసేవి ఇక్కడి పేదలే. ఇవన్నీ ఇప్పుడు గతం. తెలంగాణ స్వరూప్ సాధన ఈ కష్టాలన్నింటికీ శాశ్వత పరిష్కారాన్ని ఇచ్చింది. దీనిలో ప్రధాన భూమిక మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం. శ్రీశైలం బ్యాక్ వాటర్ ఆధారితంగా కొల్లాపూర్ మం డలం ఎల్లూరులోని రేగుమాన్‌గడ్డ వద్ద ప్రాజెక్టుకు అంకురార్పణ జరి గింది. శ్రీశైలం రిజర్వాయర్ అప్రోచ్ చానల్, టన్నెల్ ద్వారా కృష్ణా నదిలోని నీటిని ఎత్తిపోతల ద్వారా ఎల్లూరు బ్యాలెన్సింగ్ రిజర్వా యర్ నింపి, గ్రావిటీ కెనాల్ ద్వారా సింగోటం బ్యాలెన్సింగ్ రిజ ర్వాయర్ నింపుతారు. అక్కడి నుంచి గ్రావిటీ కాల్వ, టన్నెల్ ద్వారా రెండో దశలో ఎత్తిపోసి పెద్దకొత్తపల్లి మండలం జొన్నలబొగుడ రిజ ర్వాయర్‌ను నింపుతారు. ఇక్కడి నుంచి గోపాల్‌పేట మండలం గౌరీదేవిపల్లి, నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లి మధ్యనున్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన రిజర్వాయర్ ద్వారా మూడో దశ ఎత్తి పోతలను నింపుతున్నారు. అక్కడి నుంచి అచ్చంపేట నియోజకవ ర్గంలో అచ్చంపేట, బల్మూర్, లింగాల, ఉప్పునుంతల, వంగూ రు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని నాగర్‌కర్నూల్, బిజినేపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, తెలకపల్లి, కల్వకుర్తి నియోజకవర్గం కల్వ కుర్తి, వెల్దండ, మాడ్గుల(రంగారెడ్డి జిల్లా), జడ్చర్ల నియోజకవర్గం లోని మిడ్జిల్(మహబూబ్‌నగర్ జిల్లా), వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి, గోపాల్‌పేట, పెద్దమందడి, ఖిల్లాఘణపూర్ ప్రాంతాల్లో 3.40లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రాజెక్టు డిజైన్ చేయబడింది. తొలుత 1984 సంవత్సరంలో ప్రాజెక్టు రూపకల్పనకు చర్చ జరిగింది. నాటి టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి వదిలిపెట్టింది. 2002లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూ.1,766కోట్ల అంచనాతో 2014నాటికి రూ.37,005కోట్లకు చేరుకొంది. కాగా తెలంగాణ ఉద్యమ సెగతో 2012లో నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఎల్లూరు రిజర్వాయర్‌ను ప్రారంభించారు. కానీ కల్వకుర్తికి ఉద్దేశించిన ఈ పథకం లక్ష్యం మధ్యలోనే నిలిచి పోయింది. ఆ తర్వాత స్వరాష్ట్రం రావడంతో పాటుగా పెండింగ్ బిల్లులు చెల్లించి, అడ్డాన్ను మొబిలైజేషన్ కింద నిధులు చెల్లించి సీఎం కేసీఆర్ ఆదేశాలతో నాటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జొన్నలబొగుడ వద్ద రాత్రి వేళల్లో నిర్విరామ పనులు శరవేగంగా చేసేలా కృషి చేశారు. పెండింగ్‌లో ఉన్న రిజ ర్వాయర్లు, పంపుహౌస్‌లు, విద్యుత్ పనులు, భూసేకరణ పూర్తి చేశారు. ఇలా 2015-16 సంవత్సరంలో ప్రాజెక్టులోని జొన్నల బొగుడ(2.14టీఎంసీలు), గుడిపల్లి రిజర్వాయర్(0.96టీఎం సీలు) అందుబాటులోకి వచ్చాయి. అలాగే కొల్లాపూర్ మండలం లోని సింగోటం శ్రీవారి సము ద్రం(0.55టీఎంసీలు) బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారింది. ప్రాజెక్టు ఆయకట్టును 4.20లక్షల ఎక రాలకు పెంచారు. జిల్లాగా మారినే ఈ నాలుగేండ్లలో చెరువులను, కుంటలను నింపుతూ బీడు భూములను పచ్చని మాగాణుల్లా మార్చా యి. జిల్లాలో 500వరకు పెద్ద చెరువులను నింపుతు న్నారు. దీనివల్ల అదనంగా 50వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందుతోంది. ఇదిలా ఉంటే ఈప్రాజెక్టు ఆధారంగా కొత్తగా బిజినేపల్లి మండలం లట్టుపల్లి వద్ద మర్కుండేయ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారు. దీనికి దాదాపుగా రూ.76కోట్ల వరకు నిధు లను ప్రభుత్వం మంజూరు చేయగా ఇది పూర్తైతే 8వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు ఆధారంగా దుందుభీ వాగుపై సిర్సనాడ, పాపగల్, మేడిపూర్, ఉల్పరలాంటి పలు చోట్ల చెక్ డ్యాంల నిర్మాణంతో సమీప ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరి గాయి. ఇలా జిల్లాలో ఎంజీకేఎల్ద్వారా 4లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం విశేషం.మిషన్ కాకతీయ ద్వారా 1,567 చెరువులను పునరుద్ధరించారు. మత్స్యసంపద పెరిగింది. సాగు, తాగునీటి సమస్య తీరింది. గ్రామాలు, పట్టణాల్లో బోర్ పాయింట్ మూపించాల్సిన అవసరం లేకుండానే బోర్లు వేస్తున్నారు. ఇంతకు ముందు వెయ్యి ఫీట్లు డ్రిల్లింగ్ చేసినా నీళ్లు పడని ప్రాంతాల్లో 100 ఫీట్లకే కృష్ణమ్మ ఉబికి వస్తోంది. ఎప్పుడో సంతల్లో మాత్రమే కని పించే చేపలు ఇప్పుడు రో జూ ఇంటి ఆ హారంగా మారాయి. ప ళ్ల గ్రాస సమ స్య తీరింది. ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లల్లో గతంలో రైతులు పశువులను కాపాడు కునేందుకు పశుగ్రాసం, నీళ్ల కోసం పడిన కష్టాలు కనుమరుగయ్యాయి. ఏ డాదంతా వాన చెరువు లు మత్తడి దుంకుతున్నాయి. ఇక 24 గంటలూ నీళ్లు, విద్యుత్ ఉచితంగా వస్తుండటంతో సేద్యం సంబరంగా సాగు తోంది. వరి, వేరుశనగ పంటల సాగు గణనీయంగా పెరిగింది. పట్నాలు వలస వెళ్లిన పేదలు ఊళ్లోనే పనులు దొరుకుతుండటంతో స్వగ్రామాలకు చేరుకొని కుటుంబాలతో హాయిగా జీవిస్తున్నారు. సాధారణానికి మించి పంటల సాగు జరుగుతోంది. దీనివల్ల భూ ముల ధరలు పదింతలయ్యాయి. ఇంతకు ముందు ఎకరం ధా.లక్ష పలికిన భూములు రూ.25లక్షలుగా మారాయి. ఇలా బీడు భూ ములు కోట్లను కురిపిస్తున్నాయి. సామాన్యులను కుబేరులా చేస్తు న్నాయి. గ్రామాల్లో గుడిసెలు మాయమయ్యాయి. పట్టణాల్లో మేడ లను తలపించేలా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. వ్యవసాయ క్షేత్రాల వద్ద ఫాంహౌస్‌లు వెలుస్తున్నాయి. దీనంతటికీ మూలం ఒక్క మహాత్మాగాంధీ కల్వకుర్తి ప్రాజెక్టే కావడం అక్షరాలా నిజం. 1984లో అంకురార్ప ణ జరిగాక నీళ్లు వస్తాయా, కనీసం కృష్ణా నది చెంతనే ఉన్న కొల్లాపూర్‌కు చుక్క నీరైనా వస్తుంది అన్న సందే హాలున్న సమయంలో రాష్ట్రం ఏర్పాటు కావడంతో ప్రాజెక్టు స్వరూపం మారిపో యింది. ప్రా జెక్టు కోసం గతం లో ఎన్నో చేసినా నాటి పాలకులు పూర్తి స్థా యిలో దృష్టి సారించ లేదు. సీ ఎం కేసీఆర్ వల్ల కంద నూలు క ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా కృష్ణానది తరలి వచ్చింది. రైతుల క స్నీళ్లను తుడిచి జి లా్లవరప్రదాయి నిగా మారింది.

## ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందే ప్రాంతాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| కొల్లాపూర్ నియోజకవర్గం | కొల్లాపూర్ | కోడేరు | పెద్దకొత్తపల్లి | పాన్‌గల్ | |
| అచ్చంపేట నియోజకవర్గం | అచ్చంపేట | బల్మూర్ | లింగాల, | ఉప్పునుంతల, | వంగూరు |
| నాగర్‌కర్నూల్ నియోజకవర్గం | నాగర్‌కర్నూల్ | బిజినేపల్లి | తాడూరు | తిమ్మాజిపేట | తెలకపల్లి |
| కల్వకుర్తి నియోజకవర్గం | కల్వకుర్తి | వెల్దండ | మాడ్గుల | | |
| జడ్చర్ల నియోజకవర్గం | మిడ్జిల్ | | | | |
| వనపర్తి నియోజకవర్గం | వనపర్తి | గోపాల్‌పేట | పెద్దమందడి | ఖిల్లాఘణపూర్ | |

## ప్రాజెక్టు ప్రతిపాదిత నీటిపారుదల లక్ష్యం

| రిజర్వాయర్లు కాలువలు | ఎకరాలు |
|---|---|
| 1.ఎల్లూరు, సింగోటం | 13,000 |
| 2.జొన్నలబొగుడ | 57,000 |
| 3.గుడిపల్లి రిజర్వాయర్ పరిధిలో | |
| ఏ. కల్వకుర్తి ప్రధాన కాలువ | 18,000 |
| బీ. అచ్చంపేట ట్రాంచ్ కాలువ | 90,000 |
| సీ. ఘణపూర్ ట్రాంచ్ కాలువ | 25,000 |
| డీ. బుద్ధారం కుడి ప్రధాన కాలువ | 20,674 |
| ఈ. చివరి డిస్ట్రిబ్యూటర్ డీ-82 | 37,742 |
| మొత్తం | 4,23,416 |

### సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైంది..

సీఎం కేసీఆర్ నాయకత్వం వల్లే ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు పూర్తయ్యింది. నాటి పాలకులు పెండింగ్‌లో ఉంచితే సీఎం ప్రారంభించారు. దీనివల్ల గతంలో కంప చెట్లతో ఎకరా రూ.50వేలు పలకనిభూములు ధరలు ఇప్పుడు ఎకరా పాతిక లక్షలకు చేరుకుంది. ఇతర ప్రాంతాల ప్రజలు వచ్చి భూములు కొంటున్నా దొర కడం లేదు. దండగ అన్న వ్యవసాయం పండుగలా మారింది. రైతులంతా తమ పాలాల్లో పని చేసుకుంటూ ఉన్న ఊళ్లోనే కుటుంబాలతో సంతోషంగా జీవిస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల కూడా పూర్తి చేయడం అదృష్టం. రాబోయే కాలంలో కందనూలు జిల్లా మరో కోనసీమలా మారుతుంది.

- మర్రిజనార్దన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే

# పచ్చదనం ఆహ్లాదం

- పార్కులతో పచ్చందం
- 31 ట్రీ, నాలుగు మేజర్ పార్కులు
- గద్వాలలో రూ.20 కోట్లతో అభివృద్ధి
- అయిజలో రూ.6 కోట్లతో మరో పదకొండు
- రంగురంగుల మొక్కలు, వస్తువులతో తీర్చిదిద్దిన మున్సిపల్ అధికారులు
- యువతకు ఓపెన్ జిమ్‌లు, చిన్నారులకు ఆటవిడుపు
- సంగాల చెరువులో బోటు షికారు

గద్వాల, అక్టోబర్ 19 : రాష్ట్ర ఏర్పాటుతో పట్టణాల్లో పచ్చ దనం పర్చుకున్నది. మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా అధికారులు ఖాళీ స్థలాలను గుర్తించి వాటిని ప్రజ లకు ఉపయోగ పార్కులుగా రూపొందిస్తు న్నారు. గత పాలకుల హయాంలో ప్రజలు పనులు పూర్తి చేసుకొని అలసిపోతే జిల్లాలో సేద తీరడానికి ఒక్క పార్కు కూడా లేక ఇబ్బంది పడేవారు. కని పించిన చెట్ల కింద సేద తీరే వారు. అదేవిధంగా ప్రభు త్వానికి చెందిన 10శాతం స్థలాలు అప్పటి పాలకుల అండదండ లతో నేతలు కబ్జాలు చేసుకున్నారు. ఇది గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడిక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని గుర్తించి పట్టణ ప్రజలకు ఉపయోగపడేవిధంగా పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. దీంతో పార్కులు ఏర్పాటై జిల్లాలోని మున్సిపాలిటీలు పర్యాట క శోభను సంతరించుకోనున్నాయి. గతంలో గద్వాల పట్ట ణంలో ప్రజలు సేద తీరడానికి, ఆహ్లాదంగా గడపడానికి ఒక్క పార్క్ కూడా ఉండేది కాదు. అందరూ ఆహ్లాదకరంగా, సర దాగా గడిపేందుకు వీలుగా పార్కుల నిర్మాణానికి ముఖ్య మంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టగా ఎమ్మెల్యేలు అందుకు నిరం తరం కృషి చేశారు.

**సర్వాంగ సుందరంగా 'సంగాల'**

జిల్లా కేంద్రానికి సమీపంలో, రాయిచూర్‌కు వెళ్లే దారిలో సం గాల చెరువు వద్ద పార్కును సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేశారు. వాకింగ్ చేయడానికి ట్రాక్, గ్రీనరీ ఏర్పాటుతోపాటు పార్క్ చుట్టూ రకరకాల పూలమొక్కలు నాటారు. అదేవిధంగా మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేసి ఏపుగా పెరిగిన మొక్కలను నాటి, పార్కు నలువైపులా రోడ్డును నిర్మించారు.పార్కు మొత్తం నిర్మాణానికి రూ.2.30లక్షలు ఖర్చు చేశారు. ఎల్‌ఈడీ లైట్లు, చిన్నారులు ఆడుకోవడానికి ఆటవస్తువులను కూడా సమకూర్చారు. కుటుంబంతో వచ్చిన వారు సేద తీరడానికి ప్రత్యేక మెడ్డాను కూడా నిర్మించారు. అక్కడ ఉన్న గుట్టలపై రక రకాల జంతువులు, పక్షుల బొమ్మలు ప్రజలను ఆకట్టుకునేలా రంగురంగులతో గీశారు. శివుడి విగ్రహంతోపాటు ఎత్తైన ప్రదే శంలో జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. కాగా ఐ లవ్ గద్వాల అనే సింబల్ పార్కుకు వచ్చే వారిని ఆకట్టుకుంటు న్నది. జిల్లా కేంద్రానికి సమీపంలో ఆహ్లాదకరంగా, సుంద రంగా పార్క్ నిర్మించడంతో పట్టణ ప్రజలు సేద తీరడానికి, వాకింగ్ చేసుకోవడానికి అవకాశం కలిగింది. సంగాల చెరు వులో ప్రజలు షికారు చేయడానికి బోటు సౌకర్యాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఇదివరకే కల్పించారు.ఈక్రమంలో సం గాల చెరువు త్వరలో మినీట్యాంక్ బండ్‌గా రూపుదిద్దుకోను న్నది.ఆ పనులు పూర్తయితే ప్రజలు అక్కడికి రాత్రి వేళ వెళ్లే హైదరాబాద్ లోని ట్యాంక్‌బండ్‌పై కూర్చున్న అనుభూతి కల గనున్నది.

**స్మృతివనం..**

జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్‌లో స్మృతి వనాన్ని నిర్మిం చారు. అక్కడ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో వాకింగ్‌కు వచ్చిన మహిళలు జిమ్ సామగ్రిని కూడా వినియోగించుకుం టున్నారు. మిగతా సమయంలో పట్టణ ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు సేద తీరడానికి కూడా ఏర్పాటు చేశారు. ఈ వనంలో అమరవీరుల స్తూపం ఏర్పాటు తోపాటు దాని నలుమూలల రాష్ట్ర చిహ్నాలు జమ్మిచెట్టు, జింక, తంగేడు పూలను నెలకొల్పారు. సిమెంటుతో చెక్కను పోలిన విధంగా గుడిసెలు, బెంచీలు ఏర్పాటు చేశారు. వాకింగ్ ర్యాక్‌ల పక్కన రంగురంగుల పూలమొక్కలు ఏర్పాటు చేశారు. చిన్నా రులు ఆడుకోవడానికి ఆట వస్తువులు కూడా ఉన్నాయి. సంగాల పార్కు, స్మృతివనం జిల్లాకే తలమానికంగా నిలి చాయి. సెలవు రోజుల్లో ఈ పార్కులు సందర్శకులతో కిటకిట లాడుతున్నాయి. దీంతో పాతహౌసింగ్ బోర్డు కాలనీలో పీజేపీ కుడి కాల్వ వద్ద సుమారు అరికిలోమీటర్ పరిధిలో పార్కు నిర్మాణం చేపట్టారు. ఇందులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌తో పాటు రకరకాల పూలమొక్కలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. జిల్లా కేంద్రంలో 31 టీపార్కులతో పాటు నాలుగు మేజర్ పార్కులను రూ.11.34లక్షలతో ఏర్పా టు చేశారు. వీటితోపాటు అయిజ మున్సిపాలిటీలో ఆరుపా ర్కుల అభివృద్ధికి, ఇతర మౌలిక సదుపాయాల కోసం రూ.6 కోట్లు మంజూరు చేశారు. దీంతో అక్కడ 11 పార్కులను నిర్మిం చారు. ఇతర పనులు కొనసాగుతున్నాయి. వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీల్లో ట్రీపార్కుల నిర్మాణం చేపట్టారు. ఈ పార్కుల ఏర్పాటుతో సందర్శకులు ఆహ్లాదంగా గడిపేందుకు, మున్సిపా లిటీ ప్రజలు సేద తీరడానికి అవకాశం లభించింది.

- ప్రవీణ్, గద్వాల

అయిజలో ఏర్పాటు చేసిన పార్కు

### సెలవుల్లో సరదగా గడపొచ్చు..

పార్కుల ఏర్పాటుతో సెల వులు వచ్చినప్పుడు పి ల్ల లతో కలిసి వెళ్లి అ క్కడ సరదగా గడిపే అవకాశం లభించింది. గద్వాల ప్రజలు సేద తీరడానికి గతంలో ఒక్క పార్కు కూడా ఉండేది కాదు. ఇప్పుడు పార్కులు అందుబా టులోకి రావడంతో సెలవు రోజులు, సాయంత్రం వేళ ప్రశాంతంగా గడిపే అవకాశం ఏర్పడింది.

- అనంద్, గంజిపేట, గద్వాల

### పార్కు ఏర్పాటు సంతోషకరం..

అప్పట్లో జిల్లా కేంద్రంలో సరైన పార్కులు లేక ఉదయం, సాయం త్రం వేళ సేద తీరు దామంటే ఇబ్బం దిగా ఉండేది. ప్రసు తం సంగాల చెరువు వద్ద పార్కు, స్మృతి వనం ఏర్పాటుతో పుర ప్రజలు సేద తీరడానికి అవకాశం ఏర్పడింది. పక్కనే ఉన్న చెరువులో షికారు చేయడానికి బోటు సౌకర్యం కల్పించడంతో పట్టణ ప్రజలు ఎక్కువగా అక్కడికి వెళ్లి సరదాగా గడిపిన అనం తరం పార్కులో సేద తీరుతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రతి వార్డులో ట్రీ పార్కులు ఏర్పాటు చేయడంతో ప్రజలు అక్కడికి వెళ్లి ఆహ్ల దంగా గడిపే అవకాశం లభించింది.

- ప్రవీణ్, గద్వాల

# నిధుల వరద

- వనపర్తిలో 38 పనులకు రూ.569 కోట్లు
- అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చిన సర్కారు
- చేరువైన పరిపాలన.. ఉన్నత విద్యకు ఊతం
- మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో ఫండ్స్
- చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం
- మారుతున్న జిల్లా స్వరూపం

వ్యవసాయ మార్కెట్ కమిటీ

వనపర్తి, నమస్తే తెలంగాణ, అక్టోబర్ 19 : దశాబ్దాల తర బడి ప్రభుత్వాలు..పాలకులు కొన సాగినా సామాన్య ప్రజలకు అవసర మైన మౌలిక సదుపా యాలను క ల్పించడంలో విఫలమ య్యారు. ఎన్నికలు వచ్చిన ప్పుడల్లా ఏదో ఒకటి...అరపనులను చెప్పి వాటిని కూడా ప్రజల దరికి చేర్చని పరిస్థి తులు గతంలో మన కండ్ల ముందున్నాయి. సమై ఖ్యపాలనలో తెలంగాణ ప్రాంతానికి అభివృద్ధి పను లకు నిధులు మంజూరు కావాలంటే.. ఎన్ని కుటులు.. కుతంత్రాలో తెలియనివి కాదు. ఆ పరిస్థితుల నుంచి తెలం గాణ విముక్తి పొంది దశాబ్దకాలానికి చేరువవుతుంది. సొంత రాష్ట్రాన్ని సా ధించుకున్న ఈ దశాబ్ద కాలంలోనే అనేక మార్పు లను చూస్తున్నాం. కోట్లాది రూపాయలను మంజూరు చేయించు కొని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న వైనం అబ్బురపరుస్తున్నది. వనపర్తి నియోజకవర్గ వివాదాలకు దూరం.. విద్వకు దగ్గరగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. గత సమైక్య పాలనలో ఇక్కడ అభివృద్ధి అంతంత మాత్రం గానే జరిగింది. ఎన్నో అవసాలున్నా..నిధుల మంజూ రుకు నోచుకోలేదు. 60ఏండ్లకు పైగా పాలించిన ప్ర భుత్వాలు ఈ ప్రాంత అభి వృద్ధికి నిధులు మంజూరు చేయడంలో అన్యాయం చేశాయి. అయితే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఒక్కసారిగా ఆ పరిస్థితులు మా రిపోయాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తక్కువ సమ యంలోనే ఎక్కువ నిధులు మంజూరు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుండటం నేటి బీఆర్ఎస్ ప్రభుత్వ పని విధానానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ప్రజా సమస్యల పరి ష్కారానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యతనివ్వడంతో కోట్లాది రూపాయలతో పనులు పూర్తి చేసుకొని ప్రజల ముంగిట్లోకి చేరుకున్నాయి.

**నిధుల వరద**

నియోజకవర్గ పరిధిలో దాదాపు 38పనులకు రూ.569 కోట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. కొత్త రాష్ట్రంలో భారీగా నిధులు మంజూరు చేసి ముఖ్యమైన పనులను పూర్తి చేయడంతో నియోజకవర్గంలో మార్పు లు వచ్చి కొత్తశోభ సంతరించుకున్నది. గ్రామాల నుంచి పట్టణాలకు వరకు అన్ని రకాల అభివృద్ధి పనులను ఏర్పాటు చేయడంతో ప్రజలకు కనీస అవ సరాలు తీరుతున్నాయి. కళాశాలలు, దవాఖానలు, సంక్షేమ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు అనేకం మం జూరు చేయించుకొని నిర్మాణా లను సహితం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు.

**మంత్రి సింగిరెడ్డి ముందు చూపు....**

వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ముందు చూపు వల్లే వన పర్తికి అవసరమైన పనులను మంజూరు చేయించారు. ఎమ్మెల్యే అయిన తొలిసారే ప్రాధాన్యతగల పనులపై దృష్టి సారించారు. వనపర్తికి ఎమ్మెల్యే లుగా అయినవారంతా ఇలా వనపర్తి అభివృద్ధిపై దృష్టి నిలిపితే పరిస్థితి మరోలా ఉండేది. ఇంతకాలం అభివృద్ధికి నోచుకోని ప్రాంతానికి ఇలా ఒక్క సారి వరదలా నిధులను మళ్లించి దీక్షతో పనులను చేయించి ప్రజలకు వన రులను సమకూర్చడంలో మం త్రి నిరంజన్‌రెడ్డి సఫలం చెందారు. మంజూరైన పనుల్లో చాలా వరకు పూర్తయ్యాయి. ఇంకా కొన్ని పనులు మాత్రమే చేపట్టాల్సి ఉంది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల పనులు పూర్తి కాలేదు. ఇదిలా ఉంటే, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి పదవిలో కొ నసాగినప్పుడు సహితం సింగిరెడ్డి అనేక పనులను మం జూరు చేయించి అభివృద్ధికి బాటలు వేశారు.

**మారుతున్న స్వరూపం**

అభివృద్ధి పనుల వేగంతో వనపర్తి నియోజకవర్గ స్వరూ పం మారిపో యింది. రోడ్ల విస్తరణతో పట్టణమంతా విశాలమైన రోడ్లతో సుందరంగా మారింది. నూతన భవనాలు, సెంట్రల్ లైటింగ్‌తో తళతళ మెరుస్తుంది. ఇక కొత్త కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల సమీకృతభవనాలు జిల్లా కేంద్రా నికి కొత్త శోభను తెచ్చాయి. కొత్తగా వచ్చిన విద్యా సంస్థలతో విద్యార్థిలోకం సంతోష పడుతున్నది. విద్య, వైద్య రంగాల్లో వనపర్తి నేడు పరుగులు పెడు తున్నది. పేదలకు వైద్యసేవలు అందించడంలోనూ ప్రైవేట్‌కు మించి సర్కా రు సేవలు అందుతున్నాయి.

ఇక కొత్త కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల సమీకృతభవనాలు జిల్లా కేంద్రా నికి కొత్త శోభను తెచ్చాయి. కొత్తగా వచ్చిన విద్యా సంస్థలతో విద్యార్థిలోకం సంతోష పడుతున్నది. విద్య, వైద్య రంగాల్లో వనపర్తి నేడు పరుగులు పెడు తున్నది. పేదలకు వైద్యసేవలు అందించడంలోనూ ప్రైవేట్‌కు మించి సర్కా రు సేవలు అందుతున్నాయి.

తక్కువ సమయంలో ఇలా ఎక్కువ అభివృద్ధి పనులను మం జూరు చేయించుకొని, వాటిని పూర్తి చేసుకోవడం ద్వారా జిల్లా సర్వతోముఖాభి వృద్ధికి మార్గం సుగ మంగా మారింది.

| మంజూరైన పని | నిధులు |
|---|---|
| మదర్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్ | రూ.16 కోట్లు |
| సీహెచ్‌సీ ఖిల్లాఘణపురం | రూ.4.75 కోట్లు |
| తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ | రూ.1.20 కోట్లు |
| తెలంగాణ డ్రగ్ స్టోర్ | రూ. 3.60 కోట్లు |
| ప్రభుత్వ నర్సింగ్ కళాశాల | రూ. 45కోట్లు |
| పీహెచ్‌సీ కర్తెతండా | రూ. 2 కోట్లు |
| క్రిటికల్ కేర్ యూనిట్ | రూ.16 కోట్లు |
| కలెక్టరేట్ సమూదాయం | రూ.62 కోట్లు |
| ఎస్పీ కార్యాలయం | రూ.25 కోట్లు |
| వితన కార్యాలయం | రూ.3.26కోట్లు |
| వితన ధ్రువీకరణ కార్యాలయం | రూ.80లక్షలు |
| ఎకో పార్క్ | రూ.30లక్షలు |
| ఎఫ్ఆర్‌వో క్వార్టర్స్ | రూ.30లక్షలు |
| ఎఫ్ఆర్‌వో క్వార్టర్స్ ఖిల్లాఘణపురం | రూ.40లక్షలు |
| గిరిజన భవనం | రూ.1.21కోట్లు |
| టౌన్ హాల్ | రూ.5.75కోట్లు |
| మార్కెట్ యార్డు | రూ.44 కోట్లు |
| వే సైడ్ మార్కెట్ | రూ.2.80 కోట్లు |
| మత్స్యకళాశాల పెబ్బేరు | రూ.31.50 కోట్లు |
| షాదీఖాన వనపర్తి | రూ.2.80 కోట్లు |
| షాదీఖాన పెబ్బేరు | రూ.50 లక్షలు |
| షాదీఖాన గోపాల్‌పేట | రూ.25 లక్షలు |
| షాదీఖాన ఖిల్లాఘణపురం | రూ.25 లక్షలు |
| మెడికల్ కళాశాల | రూ.184 కోట్లు |
| ఏడీఏ కార్యాలయ భవనాలు | రూ.40 లక్షలు |
| సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ | రూ.92 లక్షలు |
| అర్‌అండ్‌బీ అతిథి గృహం | రూ.1.40కోట్లు |
| ఆరు మండలాల్లో ఐమ్యానిటిహాళ్లు | రూ.4.50కోట్లు |
| అంబేద్కర్ భవనం | రూ.3.35కోట్లు |
| బైపాస్ రోడ్డు | రూ.73 కోట్లు |
| సబ్బెరువు పునరుద్ధరణ | రూ.11.96కోట్లు |
| లక్ష్మీకుంట పునరుద్ధరణ | రూ.80లక్షలు |
| చిల్డ్రన్ హోం | రూ.80లక్షలు |
| ఓల్డ్ ఏజ్ హోం | రూ.50లక్షలు |
| వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ | రూ.4కోట్లు |
| ఆంజనేయస్వామి టెంపుల్ ఏదుల | రూ.50 లక్షలు |
| జిల్లా దవాఖాన | రూ.5.75కోట్లు |